సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.23-26

# "రెండు కళ్ళు – మూడు కాళ్ళు నవల" – వికలాంగుల బతుకు చిత్రణ

**జాగర్ల మహేందర్**
పరిశోధక విద్యార్థి
ఉస్మానియా విశ్వవిద్యాలయం

**ఉపోద్ఘాతం :**
సామాజిక అభివృద్ధి ధ్యేయంగా, సంఘజీవుల శ్రమనే సాహిత్యంగా, సమాజ శ్రేయస్సు కాంక్షించిన ప్రగతిశీలకవి, ప్రతిభాశాలి, గొప్ప రచయిత, విమర్శకుడు ఇనాక్. కథ, నవల, నాటకం, విమర్శ, కవిత్వం మొదలగు తెలుగు సాహిత్య ప్రక్రియలన్నింటిలో తన ప్రతిభను కనబరిచి వందకి పైగా రచనలు చేసి సాహిత్య గౌరవాలు, పురస్కారాలు, అవార్డులు పొందారు. ఈ నవలలో కాళ్ళు, కళ్ళు లేని సీత, రఘురాం పాత్రలతో వికలాంగుల బాధలను, వారి భవిష్యత్ పరిష్కార మార్గాలను, వారి యాచన దోపిడీ కాకూడదని వారి స్వేచ్ఛను కవి అభిలషించారు. ఈ రెండు ప్రధాన పాత్రలలో వాళ్ళ జీవితం ఎంత దౌర్భాగ్యంగా ఉంటుందో ఈ నవలలో చూడవచ్చు. 'రెండు కళ్ళు మూడు కాళ్ళు' నవలో మానవీయ కోణంలో సాగిన ఇతివృత్తం ఇది. బెనర్జీ, ముసాఖాన్, సీత, రామ్, గిరి, డ్రైవర్, కండక్టర్, బూట్ పాలిష్ కుర్రోడు, గార్డ్, టి.సి, చిరుతిళ్లు అమ్ముకునే అమ్మాయి గల పాత్రలతో ప్రధాన కథనం చెప్పి మలుపుతిప్పే అంశాలతో కొన్ని పేరులేని పాత్రలను, వాళ్ళు చేసే పని ఆధారంగా వాళ్ళ పాత్రలను నిర్ణయిస్తాడు ఇనాక్. ఇందులో బెనర్జీ సత్రానికి ఓనర్. ఆసత్రంలోని ఆహారం, నీళ్లు కనీస సౌకర్యాలను బిచ్చగాళ్లకు కల్పిస్తాడు. వారి ద్వారా ధనాన్ని ఆర్జించడమే ప్రధాన ఎజెండా.

**కీలకపదాలు:** వికలాంగుల,బతుకు, భవిష్యత్, సాహిత్య, కథ

**'రెండు కళ్ళు-మూడు కాళ్ళు' నవల -వికలాంగుల బతుకు చిత్రణ:**

ఈ నవలలో కాళ్ళు, కళ్ళు లేని సీత, రఘురాం పాత్రలతో వికలాంగుల బాధలను, వారి భవిష్యత్ పరిష్కార మార్గాలను, వారి యాచన దోపిడీ కాకూడదని వారి స్వేచ్ఛను కవి అభిలషించారు. ఈ రెండు ప్రధాన పాత్రలలో వాళ్ళ జీవితం ఎంత దౌర్భాగ్యంగా ఉంటుందో ఈ నవలలో చూడవచ్చు. పుట్టుకతో అంగవైకల్యం లేని వీళ్లకు సమాజం పూర్తి వికలాంగులుగా ఎలా చేసిందో చక్కగా వర్ణించారు. ఇందులో ప్రధాన వస్తువు బిచ్చగాళ్ళ స్థితిగతులు. అమ్మ ధర్మం, అయ్య ధర్మం అంటూ సీత. ధర్మం తల్లి, ధర్మం తండ్రి అంటూ రఘురాం... బిక్షాటన చేయడానికి నగరం నిద్ర లేవకముందే వాళ్ళు రోజు వారి స్థానానికి ఒకరి సహాయంతో మరొకరు తీసుకొని ఒక కాలు కోల్పోయిన సీత, రెండు కళ్ళు కోల్పోయిన రఘురాం నగరానికి చేరుకుంటారు. ప్రతి రోజు పొద్దు పొడవక ముందే సమాజం సృష్టించిన, కొందరు స్వార్థ పరుల వల్ల చిన్నప్పుడ సీత మరియు రఘురాం ఇద్దరూ శారీరక వైకల్యం బారిన పడతారు.

ఆ సత్రానికి ఓనర్ బెనర్జీ. అందులో పిల్లలందరినీ కాళ్లు, చేతులు, కళ్లు తీసివేసి శారీరక వైకల్యంకు గురయ్యే విధంగా అందరినీ చిన్నప్పుడే అపహరించి తరువాత ఒకరినీ ఒక్కొక్క విధంగా వికలాంగులుగా చేసి యాచన కోసం పంపిస్తూ వుంటారు. ముసాఖాన్ ఒక లారీలో అందరిని తీసుకొని వెళ్లి నగరం మొత్తం కూడలి వద్ద ఇద్దరు, ఇద్దర్ని దింపుతూ వీళ్ళ ద్వారా ప్రతిరోజు ధనాన్ని ఆర్జిస్తారు. ఏమీ తెలియని వయసు, పిల్లలను ఎత్తుకు పోయి వారి ఉజ్వల భవిష్యత్తును, తల్లిదండ్రులకు దూరం చేసి శారీరక వైకల్యం సృష్టించి కొందరు మూరు?లు ఖాన్, బెనర్జీ లాంటి వాళ్ళ వల్ల ఏవిధంగా ఇట్లాంటి

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.23-26

దుర్మార్గపు వ్యవస్థలో చిక్కుకుపోతారో నిజస్వరుపాన్ని చిత్రీకరించారు. ఈ నవలలో సమాజంలో జరిగిన, ఇప్పటికీ జరుగుతున్న ప్రధాన సమస్య బిచ్చగాళ్ళను వస్తువుగా తీసుకొని వాళ్ళు ఎదుర్కొనే కష్టాలను, భాదలను వాస్తవికతకు దగ్గరగా చిత్రీకరించారు. సీతా మరియు రాం ఇద్దరు చిన్నప్పుడే ఆటలు ఆడుకుంటూన్న సమయంలో ఖాన్ వీళ్లను ఏత్తుకుపోయి ఒకరికి కళ్ళు తీయించాడు. మరొకరికి కాళ్లు తిపిస్తాడు. అలా ఇద్దరూ ఆసత్రంలో స్నేహితులుగా మొదటి నుంచి పరిచయం. రోజు ఉదయం లారీ రాగానే ఎక్కి ఇద్దరు భిక్షాటన చేసి ప్రతిరోజు వచ్చిన డబ్బులను సాయంత్రం సమర్పిస్తూ వారి జీవనాన్ని గడుపుతుంటారు.

అలా ఒకరిపై ఒకరికి నమ్మకం ఏర్పడి వాళ్ల మధ్య ఏదో తెలియని ప్రేమ పుడుతుంది. అయితే మధ్యలో చూడడానికి అందంగా ఉన్న సీతను ఒక కార్ టాక్సీ డ్రైవర్ రోజు కూడలి వద్ధకు వచ్చి చూస్తూ ఉంటాడు. ఇలా ప్రతిసారి ఇద్దరు చూసుకుంటూ ఉంటారు. కానీ ఏనాడు రామ్ కి అన్యాయం చేయవద్దని నిర్ణయం తీసుకున్న సీత చూసి, చూడనట్టు వ్యవహరిస్తూ అయ్య ధర్మం అంటూ అడుక్కుంటూ తన పని తను చేసుకుంటోంది.

ఒకరోజు ఆ సత్రంకి గిరి కూడా వీళ్ళలాగానే శారీరక వైకల్యంకి లోనై రెండు కాళ్లను కోల్పోయి వస్తాడు. ఆ సత్రంలో గిరిని చూశాక మిగతా వికలాంగులకు జాలి వేస్తుంది. ప్రతి దానిలో ఆయనకు సహాయం చేస్తూ ఉంటారు. ఒకరోజు సీత కూడా గిరికి కావలసిన సహాయాన్ని జాలితో అందిస్తుంది. కానీ గిరి దానిని వేరే కోణంలో చూస్తూ ఆసరాగా తీసుకొని ప్రేమిస్తాడు. కానీ సీత అలాంటిది కాదు. ఇలా సత్రంలో ప్రతి సందర్భాన్ని గిరి అదునుగా తీసుకుంటాడు. లారీలో ప్రయాణించే సందర్భంలో కూడా రెండు కాళ్ళు లేని గిరికి చాలా సార్లు సీత సహాయం చేస్తుంది. లారీ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు లారీలో ప్రయాణం చేసేటప్పుడు గిరి సీత కాలు పట్టుకొని కాలు సహాయంతో కూర్చుంటాడు. ఒకరోజు సత్రంలో అందరూ నిద్రిస్తుండగా గిరి, సీత దగ్గరికి వెళ్లి చేయి వేస్తాడు. అది గమనించిన సీత రాత్రి చీకటి సమయం కాబట్టి పక్కనే ఉన్న కర్ర తీసుకొని కొడుతుంది. అప్పుడు గిరి తల పగులుతుంది. రక్తం కారుతుంది. మళ్లీ గిరిపై జాలి వేసి కట్టుకట్టి పంపిస్తుంది. సత్రంలో ఉన్నటువంటి అందరి జీవితాలు చీకటిమాయం అవుతుందని చెప్పవచు.

సీతా, రఘురామ్ ల మధ్య స్నేహం కాస్తా ప్రేమగా మారి ఇద్దరూ ఆసత్రం నుండి బయటకు వెళ్ళిపోయి స్వేచ్చాగా బ్రతకాలని నిర్ణయించుకొని పారిపోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఆ క్రమంలో ఒకరోజు వెళ్ళిపోవడానికి సిద్ధమవుతారు. అప్పుడే సీత కోసం రోజు కూడలి వద్ద చూడడానికి వచ్చే టాక్సీ డ్రైవర్ అదే క్రమంలో చూస్తూ కారు నడిపిస్తూ వస్తుంటాడు. అదే సమయంలో లారీలో నుంచి భిక్షయటన కోసం దిగిన గిరి కూడా సీతను చూసి తొందరగా దేకుకుంటూ సీత వైపే వస్తాడు. అనుకోకుండా ఇద్దరూ సీతను చూడడంలో నిమగ్నమై వారు ప్రయాణించే దారులు మర్చిపోయి, ఎటు చూడకుండా వాహనాలు గమనించకుండా సీత వైపు వస్తూ ఉంటారు. అదే క్రమంలో టాక్సీ డ్రైవర్ గిరిపై నుండి కారు తీసుకువెళ్ళడంతో అక్కడికక్కడే గిరి మరణిస్తాడు. పోలీసులు వచ్చి డ్రైవర్ని అరెస్టు చేసి జైలుకు తీసుకెళ్లి శిక్ష వేస్తారు. ఇది గమనించిన సీత తనలో తాను బాధ పడుతూ ఎవరికీ చెప్పకుండా మనోవేదనకు గురవుతుంది.

మళ్లీ రామ్ సీత పారిపోవడానికి ప్రయత్నించి ఖాన్ కి దొరికిపోతారు. ఇద్దరినీ సత్రానికి తెచ్చి చిత్రహింసలు పెట్టి ఒళ్లు కుల్ల పొడిచి వాళ్లను కొడతారు. ఇద్దరు మళ్లీ ఎప్పటిలాగే యాచించడానికి లారీ ఎక్కి పొద్దు పొడవక ముందే బయల్ దేరి ఖాన్ ఖజానా నింపుతారు. ఒకరోజు బెనర్జీ సీత మీద మనసుపడి అనుభవిస్తాడు. ఎన్ని బాధలు ఉన్న సీత ఏనాడు రాంతో ఏఅంశాన్ని పంచుకోలేదు. ఎందుకంటే తనకు కళు ్ళ లేవు ఏం చెప్పినా చూడలేడు. మళ్ళీ తనను బాధ పెట్టడం ఎందుకని తనలోనే దిగమింగుతూ ప్రతిదినం నరకయాతన అనుభవిస్తుంది. స్వతంత్రంగా బయటకు వచ్చి రామ్, సీత రోజు చేసే యాచన చేయటం కాదని, ఇద్దరు మరో కొత్త లోకాన్ని కనుగొనాలని నూతన ప్రయాణంతో ఒక నాడు సీత రామ్ ఇద్దరూ పారిపోవడానికి ప్రయత్నిస్తారు. అని ఖాన్ మరియు బెనర్జీ ఆలోచించి వాళ్లిద్దరికీ పెళ్లి చేస్తారు.

**ISSN: 3048-5908 Impact Factor:3.63(SJIF)**

**A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-1, April, 2024, pp.23-26**


వాళ్ళు కూడా అప్పటి నుండి బయటకు పారిపోవడానికి ప్రయత్నించరు. ఆసత్రంలోనే ఉంటూ వాళ్ళ కాపురం చేసుకుంటూఆనందంగా ఉంటారు. ఒకనాడు సీత రాంతో నేను గర్భవతిని అని చెప్తుంది. రామ్ ఆనందానికి అవధులు లేకుండా చక్కని కాపురాన్ని, చిక్కగా చూసుకుంటూ వాళ్లకు పుట్టబోయే బిడ్డ ఎలా పుడతారో అని ప్రతిక్షణం ఆలోచిస్తూ అంగవైకల్యంతో పుడతారెమో అని అప్పుడప్పుడు తమలో మెదిలే ప్రశ్నలతో బాధపడుతారు.

ఒకరోజు ఇద్దరు బిడ్డలకు సీత జన్మనిస్తుంది. అప్పుడు రామ్ తనలో మెదిలే వైకల్యం సంబంధించిన అంశాలు ఒకవైపు, మరోవైపు ఇద్దరు బిడ్డలు పుట్టారు ఆనందం. మళ్లీ సీతతో తనలో అంశాలను నివృత్తి చేసుకొని అతి సాధారణంగా, సహజంగా, ఏవైకల్యం లేకుండా మంచిగా, ఎర్రగా, బుర్రగా, ముద్దుగా ఉన్నారని సీత చెప్పడంతో రాం ఆనందంగా సత్రంలో వున్నా వారందరికి విషయాన్ని పంచుకొని ఒక పండుగ వాతావరణాన్ని సృష్టిస్తాడు. కానీ దుర్బుద్ధితో ఖాన్ పుట్టిన ఆ ఇద్దరు బిడ్డల్ని కూడా సీత, రామ్ లాగా చేయాలని శారీరక వైకల్యంకి గురి చేయాలని ఆలోచిస్తాడు. దిన్ని గమనించిన సీత యుద్ధం చేసి కత్తితో ఖాన్ ను పొడవడంతో మరణిస్తాడు. ఇలా సత్రంలో వాళ్ళ అందరికి స్వాతంత్రాన్ని కల్పించి సీతా, రాం ఇద్దరు స్వేచ్ఛగా జీవిస్తారు. ఇంతటితో ఈ కథ సుఖాంతంగా ముగుస్తుంది.

**మానవతా దృక్పథం :**

'రెండు కళ్ళు మూడు కాళ్ళు' నవలో మానవీయ కోణంలో సాగిన ఇతివృత్తం ఇది. బెనర్జీ, ముసాఖాన్, సీత, రామ్, గిరి, డ్రైవర్, కండక్టర్, బూట్ పాలిష్ కుర్రోడు, గార్డ్, టి.సి, చిరుతిళ్లు అమ్ముకునే అమ్మాయి గల పాత్రలతో ప్రధాన కథనం చెప్పి మలుపుతిప్పే అంశాలతో కొన్ని పేరులేని పాత్రలను, వాళ్ళు చేసే పని ఆధారంగా వాళ్ళ పాత్రలను నిర్ణయిస్తాడు ఇనాక్. ఇందులో బెనర్జీ సత్రానికి ఓనర్. ఆసత్రంలోని ఆహారం, నీళ్లు కనీస సౌకర్యాలను బిచ్చగాళ్లకు కల్పిస్తాడు. వారి ద్వారా ధనాన్ని ఆర్జించడమే ప్రధాన ఎజెండా. ప్రతిరోజు ఆసత్రంలోని వాళ్లను యాచనకు పంపి అరకొర భోజనాన్ని పెట్టి, చాలా మందిని బాలలను అపహరించి, శారీరక వైకల్యం సృష్టించడం, వాళ్ళను చేతులు, కాళ్ళు తీయడం, బిచ్చగాళ్ళుగా చిత్రించడం ఇతని పని. అలాగే బెనర్జీ జీతగాడు ముసాఖాన్. బెనర్జి దగ్గర పని చేస్తున్నాడు. నెలకు కొంత ఆదాయాన్ని పొందుతున్నాడు. బిచ్చగాళ్లను నగరానికి తీసుకుపోవడం, ప్రధాన రహదారి కూడల్ల వద్ద దించడం, సాయంత్రం వాళ్ళని తిరిగి సత్రానికి తీసుకురావడం, వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని బెనర్జీకి అప్పజెప్పడం, ఆయనకు సహాయ సహకారాలు అందించడమే అతని పని.

ఈ నవలలో ప్రధాన పాత్ర సీత. ఈమె ఒక రోడ్డు బయట ఆడుకుంటూ ఉంటుంది. దాన్ని గమనించిన ముసాఖాన్ ఆమెను అపహరించి తీసుకెళ్లి కాలు తిపిస్తాడు. ఆమెకు సరిగ్గా ఏమీ తెలియని వయసు అభంశుభం తెలియని సీత తన నిండు జీవితాన్ని తల్లిదండ్రులను కోల్పోయి బిచ్చగత్తెగా మారుతుంది. అలాగే రామ్ కూడా చిన్నప్పుడే నగరంలో తప్పిపోయి రోడ్డుపై వెళ్తుండగా తనను అపహరించి తనకళ్లను తీసివేస్తారు. అలా ఇద్దరూ వాళ్ళ ఉజ్వల భవిష్యత్తును వదులుకొని బిచ్చగాళ్ళుగా మారుతారు. మిగతా పాత్రల సహాయంతో ఇనాక్ గారు సమాజంలో జరిగిన, జరుగుతున్న బాలల కష్టాలను, వేదనను ఈ నవలలోచిత్రీకరించారు.

ఇనాక్ రాసిన ఈ నవలలో వాస్తవిక చిత్రణ చేశారని భావించవచ్చు. నేటికి బిచ్చగాళ్ళు దయనీయమైన దుస్థితిలో జీవిస్తున్నారు. పుట్టుకతోనే అంగవైకల్యం లేకుండా కొంతమంది స్వార్థపరుల వల్ల శారీరక వైకల్యం కల్పించి బిచ్చగాళ్ళుగా మార్చుతున్న దృశ్యాన్ని ఈ నవల ప్రధాన వస్తువుగా చెప్పారు. మనిషినిమనిషి దోచుకునే స్థితికి చేరుకుంటున్నారు. సమకాలీన సమాజంలో ఎంతో మంది బిచ్చగాళ్ళు ఈ కోవకు చెందినవారే. బానిసగా మార్చి భవిష్యత్తు లేకుండా చేయడం దుర్మార్గమైన చర్యగా చెప్పాలి. మానవత్వం లేని సమాజంలో సమ సమాజ నిర్మాణం జరుగుతుందా...? మనిషి ఆలోచనలో ఏవిధంగా మార్పులు వస్తున్నాయి అనే ప్రశ్నలు మనలో తలెత్తుతాయి. ఈ సమాజం దుర్మార్గుల పట్ల సలాం కొడుతుంది అని చెప్పాలి. అందుకే రచయిత సీత పాత్ర ద్వారా చైతన్యం కల్పించాడు. తనకు పుట్టిన బిడ్డలకు కూడా శారీరక వైకల్యం చేయాలని ప్రయత్నిస్తుంటే సీత ఎదురుపడి చంపేస్తుంది. సీత

ఒక వైపు ఆకలి, మరోవైపు నిస్సయత, కోపంతో తిరగబడి ముసాఖాన్ని అంతం చేసింది. పీడిత ప్రజల యొక్క తిరుగుబాటు పీడించే దౌర్భాగ్యడి మీద, దోపిడీ దారులు మీద, సీత చంపి మిగతా వాళ్ళకి స్వేచ్ఛ, స్వతంత్రం కలిపిస్తుంది. ఈ రకమైన దుష్ట బుద్ధి హీనులు సమాజంలో ఉండటం వల్ల మిగతా వారికి ప్రమాదంగా భావించవచ్చు ఇటువంటి సంఘటనలు ఈ సమాజంలో నేటికీ ఎంతో మందికి ఎదురవుతున్నాయని చెప్పాలి.

**ముగింపు:**

ఇనాక్ ఒక దృక్పథానికి మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదు. తన అనుభవం ఒక నిజం. సమాజ శ్రేయస్సు పీడితుల స్వేచ్ఛను ప్రతిపాదించే మానవ వాదానికి పట్టం కట్టిన అపూర్వమైన రచన చాతుర్యం ఇయనకు సొంతం. ఈయన ఊహ కల్పన సాహిత్యం కన్నా, అనుభవపూర్వకంగా చూసిన విషయాలు, సంఘాన్ని, జీవితాన్ని చదివి, మానవ సంబంధాలు చూసి మాత్రమే వస్తువుగా అంగీకరించి సృజనాత్మకత సాహిత్యానికి బాటలు వేసి సంఘ జీవుల అభ్యుదయాన్ని కోరుకునే రచనలు చేశారు.

**ఆధార గ్రంథాలు:**

1.ఇనాక్, కొలకలూరి. ఇరులలో విరులు, రెండు కళ్ళు-మూడు కాళ్ళు. జ్యోతిగ్రంథమాల. విజయవాడ. 2010
2.ప్రతాప రెడ్డి, కాసుల. తెలుగు నవల వ్యాపార ధోరణి. మానస ప్రచురణలు. హైదరాబాదు: 1990
3.ప్రసాద్, ఏటుకూరి. (సం). సాహిత్యాభ్యుదయం. ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ సంస్థ. హైదరాబాదు: 1985.
4. బలరామమూర్తి, ఏటుకూరి. భారతీయ సంస్కృతి. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. హైదరాబాదు: 1992.